నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
nipuna
Every Wednesday Free Suppliment
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
16 అక్టోబర్ 2024
పేజీలు 8

నమస్తే మిత్రమా!
నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే
పత్రికలకు చందాదారులు కావాలనుకొంటున్నారా?
ఈ కింది నంబర్‌కి మిస్డ్‌కాల్ ఇవ్వండి
96725 33434
మరిన్ని వివరాలకు ఈ కింది నంబర్లను సంప్రదించండి.
86396 99985
86396 99986

# ఐటీబీపీలో కొలువుల మేళా

## 545 కానిస్టేబుల్ పోస్టులు, 345 మెడికల్ ఆఫీసర్ ఖాళీలు

పదోతరగతి ఉత్తీర్ణులయ్యారా? నిర్దేశిత శారీరక దారుఢ్యం ఉందా? దేశ సేవతో పాటు చక్కటి కొలువులు, భద్రమైన జీవితం కోసం ఎదురుచూస్తున్నారా ? అయితే కింది ప్రకటన మీ కోసమే.. ఇటీవల ఐటీబీపీ విడుదల చేసిన కానిస్టేబుల్ నోటిఫికేషన్ వివరాలు సంక్షిప్తంగా....





**పోస్టులు:** కానిస్టేబుల్ (డ్రైవర్) గ్రూప్ సీ నాన్ గెజిటెడ్ (నాన్ మినిస్టీరియల్)

**పేస్కేల్:** లెవల్-3 ప్రకారం నెలకు రూ. 21,700-69,100/-

**మొత్తం ఖాళీలు:** 545

వీటిలో జనరల్-209, ఎస్సీ-77, ఎస్టీ- 40, ఓబీసీ- 164, ఈడబ్ల్యూఎస్-55 ఖాళీలు ఉన్నాయి.

**ఎవరు అర్హులు ?**

- గుర్తింపు పొందిన బోర్డు/సంస్థ నుంచి పదోతరగతి లేదా తత్సమాన కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి. దీంతోపాటు హెవీ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలి.

**వయస్సు:** 2024, నవంబర్ 6 నాటికి 21- 27 ఏండ్ల మధ్య ఉండాలి. 1997, నవంబర్ 7 నుంచి 2003, నవంబర్ 6 మధ్య జన్మించి ఉండాలి.

**నోట్:** ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎస్సీ/ఎస్టీలకు ఐదేండ్లు, ఓబీసీలకు మూడేండ్లు సడలింపు ఉంటుంది.

**ఎంపిక విధానం:** ఫిజికల్ ఎఫిషియెన్సీ టెస్ట్ (పీఈటీ), ఫిజికల్ స్టాండర్డ్ టెస్ట్ (పీఎస్‌టీ), రాతపరీక్ష, సర్టిఫికెట్స్ వెరిఫికేషన్, ప్రాక్టికల్ స్కిల్ టెస్ట్, వైద్య పరీక్షల ఆధారంగా

**రాతపరీక్ష విధానం**

- ఆబ్జెక్టివ్ విధానంలో పరీక్ష నిర్వహిస్తారు.
- మొత్తం 100 ప్రశ్నలు, 100 మార్కులకు ఉంటుంది.
- పరీక్ష కాలవ్యవధి రెండు గంటలు
- పరీక్షలో జనరల్ నాలెడ్జ్, జనరల్ హిందీ/జనరల్ ఇంగ్లిష్, మ్యాథమెటిక్స్, ట్రేడ్ సంబంధిత థియరీ (మోటార్ ట్రాన్స్‌పోర్ట్) నుంచి ప్రశ్నలు ఇస్తారు.

**ముఖ్యతేదీలు**

**దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో

**చివరితేదీ:** నవంబర్ 6

**వెబ్‌సైట్:** https://recruitment.itbpolice.nic.in

### మెడికల్ ఆఫీసర్లు

**ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్ (ఐటీబీపీ)లో మెడికల్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 345
- **పోస్టులు:** సూపర్ స్పెషలిస్ట్ మెడికల్ ఆఫీసర్ (సెకండ్ ఇన్ కమాండ్), స్పెషలిస్ట్ మెడికల్ ఆఫీసర్ (డిప్యూటీ కమాండెంట్), మెడికల్ ఆఫీసర్ (అసిస్టెంట్ కమాండెంట్)
- **అర్హతలు:** ఎంబీబీఎస్ ఉత్తీర్ణత

**ముఖ్యతేదీలు**

- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** నవంబర్ 14
- **వెబ్‌సైట్:**https://www.itbpolice.nic.in